

లక్షెట్టిపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మధురాజ్

అభివృద్ధిని వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ



మందమర్రిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ముమ్మరంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు
- పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థన

మందమర్రి రూరల్ : నాయకుల ప్రచారం

మందమర్రిలో..

మందమర్రి, మే 8 : మందమర్రి మున్సిపాలిటీ పరిధి 13వ వార్డు స్టేషన్ రోడ్డు కాలనీలతో పాటు ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. కాలనీల్లో నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ ర్యాలీలు తీశారు. అన్ని వార్డులోల ఇంటింటికీ వెళ్లి, రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభ్వ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రచార కరపత్రాలను అందజేశారు. కొప్పుల ఈశ్వర్‌ను పెద్దపల్లి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రాజారమేశ్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్, బండారు సూరిబాబు, బర్ల సదానందం, కల్లోజి అనిల్ కుమార్, రమేశ్, శ్రీకాంత్, ఒడ్నాల శంకర్, గిరి, మొగురం శ్రీనివాస్, బెల్లం అశోక్, మహిళా నాయకులు అమృత, కల్పన, సరిత, మాధవి, ఉమామాధవ రెడ్డి, రజిత తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, మే 8 : మండలంలోని సారంగపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని కొనుగోలు కేంద్రాలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఆ స్పందన కరువైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మద్ది శంకర్, రాం వేణు, ఎంవీ గుణ, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, మే 8 : చెన్నూర్ పట్టణంలోని 7వ వార్డు అంబేద్కర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, కొత్త బస్ స్టాండ్ ఏరియా, ఒడ్డెపల్లి కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను నాయకులు కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మోస పూరిత వాగ్దానాలతో అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసి ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తుమ్మ రమేశ్, జోడు శంకర్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, నాయకులు లక్ష్మణ్, నెన్నల భీమయ్య, కొండపర్తి వెంకటరాజం, అరీఫ్, నిమ్మల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలంతా కొప్పులనే గెలిపించాలి : ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మధురాజ్

చెన్నూర్, మే 8 : మాదిగలంతా బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి, పెద్దపల్లి ఎంపీగా పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్‌చార్జి తగరం మధురాజ్ సూచించారు. చెన్నూర్ పట్టణంలో పార్టీ తరపున గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకులు ప్రశాంత్, శ్యాం, పోచం, శేఖర్, నాగరాజు, దేవయ్య, సతీశ్, నరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, మే 8 : నస్పూర్ మున్సిపాలిటీ 12వ వార్డు తాళ్లపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్‌కుమార్.. నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి, కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మాజీ సర్పంచ్ ఐత శంకర్, మాజీ వార్డు సభ్యుడు రుకుం తిరుమల్, నాయకులు అడ్లకొండ రవి, పెద్దపల్లి రామన్న, శెట్టి రమణ, పెరుమాళ్ల జనార్దన్, ప్రశాంత్, లింగన్న, సాగి ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

నస్పూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

కాగజ్‌నగర్ పట్టణంలో ఉదయం ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

రెబ్బెనలో ఆత్రం సక్కుమ గెలిపించాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

అన్నీ ఉద్ధెర హామీలే

- కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీలేదు
- కేసీఆర్ సర్కారు హయాంలోనే అభివృద్ధి
- ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు
- కౌటాల, పెంచికల్‌పేట్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం
- లోక్‌సభ నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం



పెంచికల్ పేట్ : మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

కౌటాల, మే 8 : కాంగ్రెస్ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నీ ఉద్ధెర లెక్కనే ఉన్నాయని, మాటలే తప్ప చేసిందేమీ లేదని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ఆరోపించారు. కౌటాల మండల కేంద్రంలోని జగదాంబా ఫంక్షన్ హాలులో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్రం సక్కు మాట్లాడారు. వానకాలం సీజన్ ప్రారంభమవుతున్నా రైతులకు రైతు బంధు రాలేదని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం మరే సర్కారూ చేయలేదని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూసేలా చేశారని తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఎన్నో కంపెనీలు తెలంగాణకు వస్తే.. నేడు అవి పత్తా లేకుండాపోతున్నాయంటే అభివృద్ధి ఎంతలా జరుగుతుందో అర్థమవుతున్నదన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలకు సేవ చేశానని, తిరిగి సేవ చేసేందుకు ఎంపీగా అవకాశం ఇచ్చారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బూత్ స్థాయి కార్యకర్తలంతా తన వంతుగా కృషి చేసి, గెలిపించాలని కోరారు. అనంతరం కౌటాల, సిర్పూర్ మండలాల నుంచి పలువురు మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు కండువాలు కప్పి ఆహ్వానించారు. సమావేశంలో కౌటాల, సిర్పూర్ మండలాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్‌లో..

పెంచికల్ పేట్, మే 8 : పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ ఆవరణలో బీఆర్ఎస్ పెంచికల్ పేట్, దహెగాం మండలాల నాయకులతో ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దండే విఠల్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ.. ఆనాడు జిల్లా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటుతో పాటు పెంచికల్ పేట్‌ను కొత్త మండలంగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తున్నదన్నారు. ప్రజలు ఆశీర్వదించి, ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిట్టు శ్రీనివాస్, రాచకొండ కృష్ణ, రామగోని శంకర్ గౌడ్, నౌనూరి శ్రీనివాస్, బాలు, నాయకులు పాల్గొన్నారు.

సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, మే 8 : ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. రెబ్బెన మండలం జక్కులపల్లి, కొమురవెల్లి, నారాయణపూర్, రాజారాం, నంబాల, పులికుంట, రోళ్లపహాడ్, తక్కలపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తేనే ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకురాలు మర్సుకోల సరస్వతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ ఎంపీపీ గజ్జుల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, కో-ఆప్షన్ మెంబర్ జౌరొద్దీన్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అన్న పూర్ణ అరుణ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు, ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్.. నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ సర్కారు అమలు చేసిన పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రాపర్తి అశోక్, మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, నాయకులు అన్నపూర్ణ మురళీగౌడ్, వినోద్‌జైస్వాల్, మన్యం పద్మ, పల్లె రాజేశ్వర్‌రావు, తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, దుర్గం రాజేశ్, రామడుగుల శంకర్, గోగర్ల రాజేశ్, ఉబెదుల్లా, పర్వతాలు పాల్గొన్నారు.

కార్మిక క్షేత్రంలో..

గోలేటిటౌన్‌షిప్‌లో నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ పర్లపల్లి వనజ, మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావ్, మాజీ సర్పంచ్ పోటు సుమలత, తోట లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు కడతల మల్లయ్య, మహేందర్‌రెడ్డి, గుంపుల విమలేశ్, పంబాల శ్రీనివాస్, అక్కేవార్ దయాకర్, పరికిపండ్ల సత్యనారాయణ, కుసుమ విజయ, ప్రతాప్, కృష్ణ, సంగం శంకర్, బోయిని శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 8 : మండలంలోని ఈదులవాడ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈదులవాడ మాజీ సర్పంచ్ బూసి భీమేశ్, నాయకులు మర్సుకోల సరస్వతి, మహేశ్, సుధాకర్ తదితరులున్నారు.

ఆసిఫాబాద్ మండలం నందుపా, చోర్పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు జాబోరే రవీందర్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహమద్, ప్యాక్స్ డైరెక్టర్ నారా ఆశన్న, మాజీ సర్పంచులు కిష్టయ్య, బలరామ్, శ్రీనివాస్, భీమేశ్, లక్ష్మి, నారాయణ, మాజీ ఉప సర్పంచ్ శంకర్, నాయకులు సాలం, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు..

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్, మే 8 : కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం క్రీడా మైదానంలో మార్నింగ్ వాకింగ్‌లో పట్టణ ప్రముఖులను ఎమ్మెల్సీ దండే విఠల్ కలిశారు. బీఆర్ఎస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆత్రం సక్కు గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. అక్కడి నుంచి పట్టణంలోని బాల భారతి విద్యాలయంలో కొనసాగుతున్న యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్, మే 8 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సబ్బండ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన దొంగ హామీల గురించి తెలియజెప్పారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేర్గె రమేశ్, మేర్గు తిరుపతి, మేర్గు మహేశ్, కూశన వెంకటి, బుర్రి బాపయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో..

వాంకిడి, మే 8 : మండలంలోని సర్కేపెల్లి, పకిడి గూడ, లింబాజీగూడ, మారేపెల్లి, లైన్ గూడ గ్రామాల్లో జడ్పీటీసీ అజయ్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ భీంరావ్ ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచాం నిర్వహించారు. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు కిష్టు, బాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెజ్జూర్ : కుకుడలో ఇంటింటా ప్రచారం..



ఆసిఫాబాద్ టౌన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I **SUFIYAUNNISA MOHAMMED AYUB** R/o HOUSE ADDRESS : NEAR TYER BOARD DEGLOOR NAKA NANDED, DIST :NANDED PIN CODE: 431604. MY OLD NAME AS BEEN CHANGED TO NEW NAME AS **SUFIYA BEGUM MOHAMMED AYUB W/O MOHAMMED AYUB** FOR ALL FUTURE PURPOSE

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం

200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి

50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

విశ్రాంత: 91827 77671, 91827 77677

సీసీసీలో పోలీసుల కవాతు

సీసీసీ నస్పూర్, మే 8: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం పోలీసులు, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా నుంచి సీసీసీ కార్నర్, సీతారాంపల్లి మీదుగా ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

తాండూర్, మే 8 : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో అభివృద్ధి పనులపై ఎంపీడీవో పీ శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి పని స్థలాల నుంచి తొలగించిన సారవంతమైన మట్టిని, చెరువు మట్టిని రైతుల పొలాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో సత్యనారాయణ, ఏపీవో నందకుమార్, డీఆర్‌డీఏ అధికారి సదానందం పాల్గొన్నారు.

పింఛన్లు అందించాలి

కాగజ్‌నగర్, మే 8 : ప్రభుత్వం ఆసరా పింఛన్లను లబ్ధిదారులకు ఇబ్బందుల్లేకుండా సకాలంలో అందించాలని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ విషయమై కలెక్టర్‌కు లేఖ రాసినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెజ్జూర్, దహెగాం, తిర్యాణి మండలంలోని మారుమూల గ్రామాల్లో సంకేతిక సమస్య కారణంగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

శ్రీరాంపూర్‌లో కార్డన్ సెర్చ్

సీసీసీ నస్పూర్, మే 8 : శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధి కొత్తరోడ్ ఏరియా, సాయినగర్, హనుమాన్ నగర్‌లో బుధవారం ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలతో ఆయా కాలనీల్లో ఇంటింటా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నరేశ్

జన్నారం, మే 8 : బీఆర్ఎస్ పార్టీ రేండ్లగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా అల్లం నరేష్‌ను మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి నియమించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, కో-ఆప్షన్ సభ్యుడు ముస్వర్, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, చెట్‌పెల్లి సత్యం తదితరులున్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నీసీసీ నస్పూర్ : ఓటరు అవగాహనలో అధికారులు, కార్మికులు

సీసీసీ నస్పూర్, మే 8 : ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ సూచించారు. స్వీప్ యాక్టివిటీలో భాగంగా బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5గనిపై కార్మికులకు ఓటు హక్కు అవశ్యకత, వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్మికులతో ఓ టరు ప్రతిజ్ఞ చేయించారు. తెలంగాణ సాం స్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై నిర్వహించిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, స్వీప్ నోడల్ అధికారి కిషన్, ఆర్కే-5గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, సేఫ్టీ ఆఫీసర్ శివయ్య, సంక్షేమాధికారి రణదీప్, పిట్ కార్యదర్శి నర్సింగరావు, జేడీఎం రాంచందర్, కుమార్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన..

కోటపల్లి, మే 8 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మోతీలాల్ సూచించారు. కోటపల్లి మండలం పారుపల్లి, లక్ష్మీపూర్, దేవులవాడల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట కోటపల్లి పీఏసీఎస్ సీఈవో భూక్యా రాజు నాయక్, పెర్క లక్ష్మణ్, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి పోచిరెడ్డి, వినోద్, రవి రైతులు పాల్గొన్నారు.

ఇందారంలో డీఆర్డీవో..

జైపూర్, మే 8 : జైపూర్ మండలం ఇందారంలో ఉపాధి హామీ ప్రదేశాన్ని స్వీప్ నోడల్ అధికారి, డీఆర్డీవో కిషన్ సందర్శించారు. కూలీలకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఈజీఎస్ పీవో వెంకటేశ్వర్లు, ఈసీ రాజమౌళి, జేడీఎం రాంచందర్, కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం

మంచిర్యాల ఏసీసీ, మే 8 : జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం నిర్వహించారు. వృద్ధాశ్రమంలో జెండా ఎగరేశారు. అనంతరం న్యూరోఫిజీషియన్ తిరుమల్ రావు, గ్యాస్ట్రో వైద్యుడు శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు పరీక్షలు చేసి, మందులు అందించారు. రక్తనిధి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడి చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేశారు. తలసేమియా పిల్లలకు స్వీట్లు పంచారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా శాఖ వైస్ చైర్మన్ బొప్పు సతీశ్, కార్యదర్శి చెందూరి మహేందర్, కోశాధికారి సత్యపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం

చెన్నూర్ రూరల్, మే 8 : చెన్నూర్ మండలంలో మంగళవారం కురిసిన వర్షానికి కిష్టంపేట, లంబాడిపల్లి, కత్తరశాల, లింగంపల్లి, బావురావుపేట, కొమ్మెర, ఆస్నాద్, నాగాపూర్, సోమన్‌పల్లి, పొక్కూర్‌తో పాటు పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆకాశంలో మబ్బులు అలాగే ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన దాన్యాన్ని అధికారులు తీసుకోవాలని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

దహెగాం, మే 8 : నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. మండలంలోని బీబ్రా, ఐనం, దహెగాం, లగ్గాం, ఒడ్డుగూడ గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. యూరియా ఇతర మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం లగ్గాం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వర్షాలు పడితే తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, ఏఈవోలు తదితరున్నారు.

ఒకరికి జైలు శిక్ష

మంచిర్యాల ఏసీసీ, మే 8 : హత్యాయత్నం కేసులో మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధి బాబానగర్‌కు చెందిన మనుబోతుల శ్రీనివాస్‌కు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ మంచిర్యాల అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి బుధవారం తీర్పు వెల్లడించారు. ఈ మేరకు టౌన్ సీఐ బన్సీలాల్ తెలిసిన వివరాల ప్రకారం.. 2016, సెప్టెంబర్ 17న సంద్ర అనిల్ కూలీ పనులు చేసుకొని ఇంటికి వస్తుండగా, దారిలో మనుబోతుల భీమక్క, ఆమె కూతురు లక్ష్మి పలుకరించారు. దీంతో వారితో ఎండుకు మాట్లాడుతున్నావంటూ భీమక్క కొడుకు శ్రీనివాస్ అక్కడికి వచ్చి అనిల్‌ను కొట్టాడు. విషయం తెలుసుకున్న అనిల్ తండ్రి లక్ష్మణ్, అన్న అశోక్ అక్కడికి వెళ్లారు. అయినా ఆగకుండా వారిపై గొడ్డలితో దాడిచేశాడు. అనిల్ తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ వేణుగోపాలరావు కేసు నమోదు చేసి, శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశారు. లైజన్ ఆఫీసర్లు గులం దస్తగిరి, మరియన్ రాజు సహకారంతో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మదన్మోహన్‌రావు సాక్షులను ప్రవేశపెట్టి, వాదనలు వినిపించగా నేరం రుజువైంది.

మానవత్వం చాటిన బీఆర్ఎస్ నాయకుడు

కోటపల్లి, మే 8 : కోటపల్లి మండలం పారుపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకుడు దొబ్బల సంపత్‌ను బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మారి శెట్టి విద్యాసాగర్ దవాఖానకు తరలించి, మానవత్వాన్ని చాటుకున్నాడు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సంపత్ బైక్‌పై చెన్నూర్ వస్తుండగా, ప్రమాదం జరిగింది. విద్యాసాగర్ వెంటనే స్పందించి, అంబులెన్స్‌లో చెన్నూర్ దవాఖానకు తరలించడంతో పాటు, తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందించాడు. కా